# సమస్యల పరిష్కారానికి కృషి

● కళాసిగూడ పర్యటనలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, ఫిబ్రవరి12: కళాసిగూడలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. బుధవారం బేగంపేట డివిజన్ పరిధిలోని కళాసిగూడలో గల మినర్వ కాంప్లెక్స్ డౌన్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని, కలుషిత తాగునీటి సరఫరా జరుగుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో జరిగి మురుగు నీరు రోడ్లపై ప్రవహించి ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తాగునీటి పైప్ లైన్ ఎక్కడ లీకేజీ ఉందో గుర్తించి కలుషిత నీటి సరఫరాను నియంత్రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. వీధి దీపాలు లేవని, రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా, వెంటనే స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, వాటర్ వర్క్స్ డీజీఎం శశాంక్, ఈఈ సుబ్రహ్మణ్యం, టౌన్ ప్లానింగ్ అధికారి సుష్మిత, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్, బస్తీవాసులు ప్రమోద్, నర్సింగ్, బీఆర్ఎస్ పార్టీ రాంగోపాల్ పేట డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, కిషోర్, అంజనేయులు, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

## బీఎఫ్ఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎఫ్ఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎఫ్ఏ అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్ అండ్ ఫోటోగ్రఫీ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

## వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ (ఇంటిగ్రేటెడ్ కోర్స్) 5, 7, 9 సెమిస్టర్ల రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 17వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 20వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఎంఈ, ఎంటెక్ (ఏఐసీటీఈ) మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్ష ఫీజును ఈ నెల 20వ తేదీలోగా, రూ.500 అపరాధ రుసుముతో 22వ తేదీ వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

## పీజీ పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ కోర్సుల పరీక్ష తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోల్లో ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్‌ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించినట్లు గతంలో ప్రకటించామని గుర్తు చేశారు. పరీక్షలను అదే తేదీ నుంచి ప్రారంభిస్తున్నప్పటికీ, పరీక్షలు నిర్వహించే ఇతర తేదీలను మార్చినట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్ సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## పీహెచ్ డీ నోటిఫికేషన్ లో మార్పులు చేయాలి


ఓయూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ ప్రవేశ ప్రక్రియ నోటిఫికేషన్ లో మార్పులు చేయాలని బీఆర్ఎస్వీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచిన నేపథ్యంలో ఈ మార్పులు తప్పనిసరిగా చేయాలని కోరారు. పీహెచ్డీ సీట్ల సంఖ్యను కూడా పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. వివిధ రీసెర్చ్ సెంటర్లు, పీజీ సెంటర్ల రిటైర్డ్ ప్రొఫెసర్లకు సైతం గైడ్ షిప్ ను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిరుపేద విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పీహెచ్డీ ప్రవేశ పరీక్ష ఫీజును తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు జంగయ్య, ప్రశాంత్, నాగరాజు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా విజయవంతం

ఆఫర్ లెటర్లను చూపుతున్న అభ్యర్థులు

అమీర్ పేట్, ఫిబ్రవరి 12: రంగారెడ్డి జిల్లా ఎస్సీఎస్, సనత్‌నగర్‌కు చెందిన బాస్కో సేవా కేంద్ర, దిశ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జాబ్ మేళా విజయవంతమైంది. ఎర్రగడ్డ రైతుబజార్ ఎదురుగా ఉన్న సెయింట్ థెరిసా చర్చి ఆవరణలో జరిగిన మేళాలో 188 మంది అభ్యర్థులు ఉపాధి అవకాశాలు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. పలు సంస్థల ప్రతినిధులు ఎంపికను చేపట్టారు. 90 మందిని షార్ట్‌లిస్ట్ చేయగా అందులో 55 మందిని ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. వీరి సమర్థత ఆధారంగా 25 మందికి ఆయా కంపెనీల ప్రతినిధులు ఆఫర్ లెటర్లు అందజేశారు. అభ్యర్థులకు పూర్తిస్థాయి ఇంటర్వ్యూలో ఆయా కంపెనీల్లో త్వరలోనే జరుగుతాయని జాబ్‌మేళా కోఆర్డినేటర్ ఐవన్‌వాస్ తెలిపారు. సనత్‌నగర్ దిశ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు పదుల సంఖ్యలో జాబ్ మేళాలు ఏర్పాటు చేశామని చెప్పారు. దిశ డైరెక్టర్ గా ఫాదర్ జస్టిన్ బాధ్యతలు తీసుకున్న తర్వాత జాబ్ మేళాలతో పాటు కెరీర్ గైడెన్స్ అంశాల్లో యువతకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలకు సంస్థ పెద్దపీట వేసిందని తెలిపారు. త్వరలోనే మరిన్ని జాబ్ ఫెయిర్లతో పాటు కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సులు దిశ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రేషన్ కార్డు దరఖాస్తుల సరళి పరిశీలన

సికింద్రాబాద్, ఫిబ్రవరి12: సీతాఫల్‌మండిలోని మీసేవ కేంద్రంలో జరుగుతున్న రేషన్ కార్డు దరఖాస్తుల సరళిని కార్పొరేటర్ హేమ పరిశీలించారు. ఈ సందర్భంగా మీసేవ కేంద్రం సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులు గతంలో గానీ,ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారు మళ్లీ అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. అలాగే హెడ్ ఆఫ్ ద ఫ్యామిలీగా మహిళను ఎంచుకుంటారని అన్నారు. అలాగే కొత్తగా పెళ్లైన వారికి నూతన రేషన్ కార్డు కావాలంటే ఇప్పటికే రేషన్ కార్డులో ఉన్న పేరును తొలగిస్తేనే నూతన రేషన్ కార్డుకు అప్లికేషన్ పెట్టుకోవాలని సూచించారు. రేషన్ కార్డు అప్లికేషన్ కొరకు తమ వెంట ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు, తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమ మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు పద్మ తదితరులు పాల్గొన్నారు.

వివరాలను తెలుసుకుంటున్న సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ

## ముగిసిన కుంకుమార్చన పూజలు

మహంకాళి ఆలయంలో నిర్వహిస్తున్న శాంతి హోమం కామ పూర్ణాహుతి

బేగంపేట్ ఫిబ్రవరి12: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఐదు రోజులపాటు జరిగిన కుంకుమార్చన పూజలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయం ప్రాంగణంలో శాంతి హోమం, పూర్ణాహుతి హోమం జరిపించారు. అదే విధంగా పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహరెడ్డి, ఆలయ ఫౌండర్ ధర్మకర్త కామేశ్వర్, రామేశ్వర్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాజీ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సంగీత విభావరి పలువురి అలరించింది. ప్రభుత్వ మాజీ సలహా దారు డాక్టర్ కెవి రణామాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని మల్లాది ఉష భృందంచే నిర్వహించిన సంగీత విభావరి శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి పాల్గొని కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్ గౌడ్, జీ.సీతా, ఉషా తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, ఫిబ్రవరి 12:

## యువతి అదృశ్యం

నేహా

బేగంపేట్, ఫిబ్రవరి 12: షాపింగ్‌మాల్లో సేల్స్ గర్ల్‌గా పని చేస్తున్న ఓ యువతి అదృశ్యమైన సంఘటన సికింద్రాబాద్ మహంకాళి పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గన్‌పార్క్ ప్రాంతానికి చెందిన గంగమ్మ కుమార్తె నేహా(19) సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్లో ఉన్న చెన్నై షాపింగ్‌మాల్లో సేల్స్‌గర్ల్‌గా పని చేస్తుంది. ఈ నెల 10వ తేదీన మాల్‌కు వచ్చిన నేహా సాయంత్రం వరకు విధులు నిర్వహించి బయటకు వెళ్లింది. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు నేహా కోసం గాలించిన ఆమె వివరాలు, ఆచూకీ తెలియలేదు. దీంతో తల్లి గంగమ్మ మహంకాళి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్‌కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడు అదృశ్యం

సాయికిరణ్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 12: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన తుకారంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం అడ్డగుట్ట శాస్త్రినగర్ ప్రాంతానికి చెందిన ఓదమ్మ, కుమార్ దంపతులకు ముగ్గురు సంతానం. అయితే ఈ నెల 10వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓదమ్మ కుమారుడు సాయికిరణ్ తిరిగి రాలేదు. సాయంత్రం అయినా కుమారుడు రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువుల, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు. అయినా కూడా ఫలితం లేకపోవడంతో స్థానిక తుకారంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జవాబు పత్రాల నకలుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్.డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్ కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్కు రూ.10,000 చొప్పున చెల్లించి ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు బీసీఏ అన్ని సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఓయూ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి.రామ్ రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్ సీడీఈ) ద్వారా అందించే బీఏ, బీబీఏ, బీకామ్, బీసీఏ తదితర యూజీ కోర్సులతోపాటు ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ కోర్సు ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ అన్ని ఫలితాలను ఓయూ వెబ్ సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

## గుర్తు తెలియని వ్యక్తి హత్య

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 12: గుర్తుతెలియని వ్యక్తిని రైల్వే బ్రిడ్జి కింద రాళ్లతో కొట్టి అతి దారుణంగా హత్య చేసిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం లోతుకుంట రైల్వే బ్రిడ్జి కింద ట్రాక్ పక్కన బుధవారం గుర్తు తెలియని వ్యక్తి (50) మృతదేహం ఉన్నట్లుగా గుర్తించిన రైల్వే కీమెన్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గురైనట్లు గుర్తించారు. రాళ్లతో తలపై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు భావిస్తున్నారు. మృతుడి చేతిపై ఆంజనేయస్వామి పచ్చ బొట్టు ఉందని, మెడలో ఆంజనేయ లాకెట్ ఉన్నట్లుగా పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉంది.

# భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ధర్నాలో నినదిస్తున్న సోషలిస్టు పార్టీ (ఇండియా) నాయకులు, రైతులు

కవాడిగూడ, ఫిబ్రవరి 12: భూ నిర్వాసితులను ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. హామీని వెంటనే నెరవేర్చాలని సోషలిస్ట్ పార్టీ (ఇండియా) తెలంగాణ అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. భూ నిర్వాసితులను ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. సుభద్రారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నేరటి ఆంజనేయులు, ఇ.రాజేశ్, ఉపాధ్యక్షులు రమేశ్ నాయుడు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టులు, కంపెనీల కోసం రైతుల నుంచి తీసుకున్న భూములకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శంషాబాద్ చందనవెల్లి, సైదాబాద్, మచన పల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో ప్రభుత్వం రైతుల నుంచి భూములు తీసుకుందన్నారు. నష్టపరిహారం అందని రైతులు ఇంకా చాలామంది ఉన్నారని చెప్పారు. రైతుల సమస్యలు తీరుస్తామని సీఎం, డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నేరటి ఆంజనేయులు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. కంపెనీల కోసం భూములు ఇచ్చిన వారి కుటుంబం నుంచి ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలన్న నిబంధనను అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా రైతు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో పార్టీ నాయకులు పవిత్ర, కాలేద్, సురేష్, శ్రీను, ప్రవీణ్, పాష తదితర భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

గుర్రం పవన్‌కుమార్‌గౌడ్‌ను సత్కరిస్తున్న ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 12: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సికింద్రాబాద్ రీజియన్ గౌరవ అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.నిరంజన్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.తిరుపతయ్య ఆధ్వర్యంలో బుధవారం జేబీఎస్ ప్రాంగణంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల రీజియన్ జనరల్ బాడీ ఎన్నికలు జరిగాయి. గౌరవ అధ్యక్షుడిగా పవన్‌కుమార్‌గౌడ్‌తో పాటు రీజినల్ అధ్యక్షురాలిగా సృజన, కార్యదర్శిగా కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందనల సభలో ఘనం గా సన్మానించారు. సికింద్రాబాద్ రీజియన్ డిపోల్లో బీసీ ఉద్యోగులను ఐక్యత చేయడమే ప్రధాన లక్ష్యంగా మీతో కలిసి పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాండ్ర కుమార్ వర్ధంతిని జయప్రదం చేయండి

చిక్కడపల్లి ఫిబ్రవరి 12: ఎంసీపీఐ(యూ) పొలిట్ బ్యూరో సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు జరుగు కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని బుధవారం బాగ్‌లింగంపల్లిలోని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యాలయం, ఓంకార్ భవన్‌లో విడుదల చేశారు. చేసిన అనంతరం వనం సుధాకర్ మాట్లాడుతూ అమరులైన కామ్రేడ్ తాండ్రకుమార్ వర్ధంతి కార్యక్రమాన్ని 14 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'భూమి ఇండ్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ విధానాలు మన కర్తవ్యం' అంశంపై సభలు సమావేశాలు జరుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.తుకారాంనాయక్, సభ్యులు రాయబండి పాండురంగచారి, బి.యాదగిరి, ఎం.మార్టిన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి సబ్సిడీల కోత

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12: పేదల సంక్షేమానికి సబ్సిడీల్లో కోత విధించి కార్పొరేట్ అధిపతులకు పన్నులను మినహాయింపు ఇచ్చారని, ఎంపీ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి శివదాసన్ విక్రమ్ సింగ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ గ్రామీణ పేదలపై ప్రభావం అంశంపై సెమినార్ నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ నిత్యావసర సరుకులపై జీఎస్టీ పన్నులు విధించి ముక్కు పిండి పేదల నుండి పనులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. బడా కార్పొరేట్ యాజమాన్యాలకు పన్నులు మినహాయింపు ఇవ్వడంతో పాటు పారు బకాయిల పేరుతో కోట్లాది బకాయిలను రద్దు చేశారని చేశారు విమర్శించారు. జీఎస్టీ పన్నుల నుండి నిత్యవసర సరుకులను మినహించాలని డిమాండ్ చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి పెద్ద ఎత్తున నిధులు పెంచాలనే డిమాండ్‌ను పట్టించుకోలేదన్నారు. ఆహార భద్రత వ్యవసాయ సబ్సిడీలను పెద్ద ఎత్తున కుదించారని చెప్పారు. ప్రజలను ఆదుకోవడం కోసం ఎలాంటి చర్యలు లేవని చెప్పారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థుల స్కాలర్ షిప్, సబ్‌ప్లాన్ నిధులను వారి జనాభా ఆధారంగా కేటాయించలేదని పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే లాజరస్, వెంకట్ రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్, పద్మ , రాళ్ల బండి శశిధర్ రవీందర్, జంగయ్య, మల్లేష్ కోటా రమేష్‌తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు 15శాతం నిధులు కేటాయించాలి


నినాదాలు చేస్తున్న ఆడపిల్లల సమానత్వ సమాఖ్య నాయకులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి12: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు 15శాతం నిధులను కేటాయించాలని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం అడ్డగుట్ట బాబు జగ్జీవన్‌రాం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యారంగం చిన్నబిన్నంగా తయారైందని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థుల భవిష్యత్తు కోసం సరిపడా నిధులను ప్రభుత్వం కేటాయించాలని వారు అన్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారని వారు తెలిపారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాల తరహాలో పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులతో పాటు మౌలిక వసతులను కల్పించి అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు ప్రవళిక, మైథిలి, అనూష, ప్రవీణ్, రాధిక , పూజ, హరిక, ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు సువర్ణ, భాగ్య, పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ముషీరాబాద్ సర్కిల్ స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ నూతన కార్యవర్గం బుధవారం స్వచ్ఛ ఆటో టిప్పర్, రిక్షా కార్మికుల యూనియన్ అధ్యక్షుడు కమలడుగు రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌నాయక్, హంసరాజ్, ప్రవీణ్ కుమార్, రేణుకుమార్, రాములునాయక్, ముషీరాబాద్ సర్కిల్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

– ముషీరాబాద్, ఫిబ్రవరి 12

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 333 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD) PVT. LTD., Mahabubnagar1 Branch, Represented by its Legal Officer SriM.Srinaiah. ...DISPUTANT
AND
MD. Aleemuddin & Others ...OPPONENTS No: 1 to 5
NOTICE
1. MD. Aleemuddin, S/o: Md. Majeed, Age: 37 years, Occ: Business NJ Enterprises, R/o: H.No: Plot No. 41-28, Flat No-301, 3rd Floor, Afzal Tower Apts, Moulali Kaman, Secundrabad, Ph: 9100159209, Pin: 500040.
2. P.Durga Purna Chandra Rao, S/o: Bairagaiah, Age: 36 years, Occ: Khalasi Electrical, South Central Railway, R/o: H.No: 14-189, Street No-12, Near Mirjalguda Bus Stop, Malkajgiri, Rangareddy Dist., Ph: 9573732489, Pin: 500047.
3. C.Nageshwar Reddy, S/o: C.Ramachandra Reddy, Age: 36 years, Occ: Senior Clerk Personal, South Central Railway Secundrabad, R/o: H.No: 12-8-275/15/B, Opp. Govt. Hospital, Alugadda Bhavi, Mettuguda, Secunderbad, Ph: 9849134698, Pin:
4. MD. Kareemullah, S/o: Md.Jaffar Hussain, Age: 35 years, Occ: Khalasi SNT South Central Railway, R/o: H.No: 1022/9, Rly. Quaters, Chilkalguda, Secunderabad, Ph: 7989887044, Pin: 500061.
5. B.Mahibanna, S/o: B.Ramulu, Age: 32 years, Occ: Helper RE South Central Railway, R/o: H.No: 1-9-160/3, Modhipur, Serivenkatapur, Koilkonda, Mahabubnagar Dist., Ph: 9515239447, Pin: 509371. ...OPPONENTS No: 1 to 5
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 